# ఈనాడు

## తూర్పుగోదావరి

శనివారం 28 ఏప్రిల్ 2018 •• 16 పేజీలు


## సిద్ధాంత వ్యాసాలకు ఆమోదముద్ర

**భానుగుడిసెంటర్:** పరిశీలకుల బృందం సిఫార్సుమేరకు ఎస్.చిన్న వెంకటేశ్వర్లు సిద్ధాంతవ్యాసం జేఎన్టీయూకే అధికారుల ఆమోదముద్ర పొందిందని వర్సిటీ పీఆర్వో సీహెచ్.సాయిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగంలో లభించిందన్నారు. ఎ.వరప్రసాద్ సిద్ధాంతవ్యాసానికి వర్సిటీ అధికారులు ఆమోదముద్ర వేశారు.



ప్రసాదరాజు నుంచి పన్ను చెక్కును అందుకుంటున్న శామ్యూల్

## రూ.64.50 లక్షల ముందస్తు పన్ను చెల్లించిన జేఎన్టీయూ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు జేఎన్‌టీయూ సంస్థ ముందస్తు ఆస్తి పన్నును చెల్లించింది. 2018-19 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నుగా రూ.64.50లక్షల చెక్కును శుక్రవారం జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ప్రసాదరాజు నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి ఆకుమర్తి శామ్యూల్‌కు చెక్కును అందచేశారు. ముందస్తుగా ఆస్తి పన్నును చెల్లించిన వారికి 5 శాతం రిబేటును ప్రకటించిన నేపథ్యంలో జేఎన్‌టీయూ ఈ పన్నును చెల్లించింది. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ ఈ ఒక్కరోజునే రూ.కోటి ముందస్తు పన్నును వసూలు చేసినట్లు తెలిపారు.